


# తమ్ముడి చదువు

"ఏందుకురా అన్నాయ్ యింత తొందరగా నిద్రలేపావు యివ్వాళ?" కళ్లు నులుముకుంటూనే అయిదేళ్ల చిన్ని తమ్ముడు అడిగాడు

"ఇవాళ నీవు స్కూలికి వెళ్లాలిరా రోజూటిలాగా 8 గంటలవరకూ పడుకోవటానికి వీలులేదు ఇప్పటికే ఆలశ్యం అయిపోతూంది, లే "అన్నాను దుప్పటిలాగుతూ

తమ్ముడిముఖం అప్పటికప్పుడే ముకులించుకు పోయింది తెరుచుకునే కళ్లు ఒక్కసారిగా గట్టిగా మూసుకుని దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు పడుకున్నాడు

వీడిని నేను లేపితే లాభంలేదని క్రిందకు వెళ్లాను అమ్మకి చెప్పుదామని అమ్మ అప్పటికప్పుడే తమ్ముడి నూతన విద్యాభ్యాసానికి అన్నిహంగులూ అమరుస్తున్నది క్రొత్తపలకా, బలపాలపెట్టే, వాణీవాచకమూ, ఒంట్లు లెక్కవేసే పూసలచట్రమూ - అన్నీ ఆ క్రిందటిరోజే నన్ను బజారుకిపంపి తెప్పించింది అమ్మ ఇక వాడికి నూతన వస్త్రధారణకి కూడా లోటు లేకుండా సమకూర్చింది క్రొత్తలాగూ, ఖరీదయిన బుష్‌కోటూ, చిన్నబూట్లూ—అన్నీ సంసిద్ధంగానే వున్నవి

అసలు నిజంచెప్పాలంటే వాడంటే మాకందరకూ చాలాముద్దు వాడిమాటలు రత్నాల మూటలే వాడికళ్లు విష్ణుచక్రాలే కోటేరులాంటి ముక్కూ, చిన్ననోరూ వాడూ అందానికి నిజంగా వరప్రసాదేనని చెప్పవచ్చు వాడు యెన్నడూ చిట్టుమ చీడి యెరగడు ఆరోగ్యంగా, బొద్దుగా, డాబుగా వున్నవాడిని చూస్తే బలహీనుడినయిన నాకు ఒక్కొక్కసారి యీర్ష్య పుట్టుకువస్తుంది

కొత్తగా కుట్టించిన వాడి బుష్‌కోటుకు గుండీలు సరీగా వున్నాయో లేదో చూస్తూ అంది అమ్మ

"లేచాడటరా తమ్ముడూ?"

"లేపానమ్మా. స్కూలుకు వెళ్లాలి లేవరా అంటే మళ్లీ కళ్లుమూసుకుని పడుకున్నాడు."

"అయితేవుండు. నేనే వెళ్లి లేవతీసుకువస్తాను. నీపని అయిందా?"...అన్నది అమ్మ. "నాపనిఅయి చాలాసేపు అయింది. వీడితో కూర్చుంటే నాకు ఆలశ్యం అయిపోతుందమ్మా. ఆలశ్యంగా వెళితే క్లాసులోకి రానీయరు. శంకరం దగ్గరకెళ్లి నా నోట్సు పుస్తకం తెచ్చుకుంటాను. అంతలోకే వాడిపని కానీయి"... నాన్నగారు ఆఫీసుకి వెళ్లిపోయినందువల్ల కొంచెం విసుగ్గా మాట్లాడటానికి ఆస్కారం యేర్పడింది.

శంకరం దగ్గరకువెళ్లి పుస్తకం తీసుకుని యింట్లో అడుగు పెట్టేసరికి గడియారం తొమ్మిదీ కొట్టింది. హడావిడిగా పుస్తకాలు సర్దుకొని తమ్ముడి ముస్తాబు యెంతవరకూ అయిందో చూదామని గదిలోకి వెళ్లాను.

'నేను బడికి వెళ్లనే అమ్మా!"......దీర్ఘాలు తీస్తున్నాడు తమ్ముడు. వాడికి స్నానంచేయించి బుష్‌కోటు తొడిగింది అమ్మ. క్రాపు దువ్వుతున్నది.

"బడికి వెళ్లకపోతే యెట్లాగురా బాబూ? మరి నీవు పెద్దచదువు చదివి కలెక్టరు పని చేయవూ? అన్నాయి చూడూ యెంత చక్కగా అప్పుడే ఘోరుఘోరం చదువుతున్నాడు. చదువురాకపోతే మొద్దబ్బాయి అంటారురా"...తమ్ముణ్ణి యెట్లా అయినా కలెక్టరుని చేయాలని అమ్మ ఆరాటం.'

వాడి యెఱ్ఱబడ్డ కళ్లూ, బుంగమూతీ చూస్తువుంటే నాకు నవ్వు వచ్చింది స్కూలుకు వెళ్లటమంటే వాడికి అంత కష్టమెందుకో వెంటనే నాచిన్నతనమూ, నేను మొదటిసారిగా స్కూలుకు వెళ్లటమూ జ్ఞాపకం వచ్చింది ఆ రోజున నేనూ యిట్లాగే యేడ్చాను స్కూలుకు అలవాటుపడని ఆ మొదటి రోజుల్లో, బడి అంటే ఒక చెరసాలగానూ, మాష్టరుగారు ఒకభూతం లాగానూ అనిపించేది కథల్లో వచ్చే రాజకుమార్తుణ్ణినే నయినట్లూ, ఖైదులోపడి పంతులుగారనే రాక్షసుడిచేత బాధింపబడుతున్నట్లూ,—యీ రాక్షసులను తప్పించుకుని పోవటానికి కథల్లో రాజకుమారులు యేమేమి పన్నాగాలు పన్నారో-యివన్నీ ఆలోచించుకుంటూ ముళ్ళమీద కూర్చున్నట్లు క్లాసులో కూర్చునే వాణ్ణి ఇప్పుడు తమ్ముడికీ అట్లాగే అనిపిస్తున్నది కాబోలు. ఇంకా అయిదారు సంవత్సరాలకు వీడూ

(20-వ పేజీ చూడండి)

# తమ్ముడి చదువు

(16-వ పేజీ తరువాయి)

బడికి వెళ్లనని మారాము పెట్టే యింకో చిన్న కుర్రాడిని చూసి నవ్వుతాడు కొంతమంది, చిన్నవాళ్లు పెద్దవాళ్ళవటమూ, పెద్దవాళ్లకు చిన్నప్పటి వుద్దేశ్యాలూ, వూహలూ మారిపోవటమూ యీ సృష్టి పరిణామానికి ఆశ్చర్యం వేసింది

బూరబుగ్గల మీదుగా కారే జలప్రవాహాన్ని తుడిచిపెట్టి తుడుస్తూ పలకా, బలపమూ, వాణీవాచకమూ-వాడి చేతిలో పెట్టి ఒక్కసారి తమ్ముడివంక సంతృప్తిగా చూసి అన్నది అమ్మ—

"ఏమవ మాకురా నాయనా నీకేమీ భయంలేదులే అన్నాయి వెంటే జాగ్రత్తగా వెళ్లు సాయంత్రం మళ్లా అన్నాయి వెంటేరా నా బంగారు బొబ్బిలికదూ ఇంక వెళ్లు

తమ్ముడు పెరిగి పెద్దవాడై, కలెక్టరు వుద్యోగం చేస్తున్ననాడు తాను యెంత ఆనందం పొందుతుందో వూహించుకు కొంటూ అమ్మ ఒక్కసారి కళ్లు మూసుకుంది తమ్ముణ్ణి నాకు ఒప్పగింతలు పెట్టి జాగ్రత్త అని మరీమరీ చెప్పి సాగనంపింది మమ్మల్ని

స్కూలుకు టయిమయిందని వడివడిగా నడవసాగాను ఇక యేడ్చి లాభం లేదనుకున్నాడో యేమో, చెక్కిళ్ళ మీదుగా కారే ఆఖరు కన్నీటి చుక్కను తుడిచి పలకను రాసి దుఃఖం దిగమ్రింగి, నాతోపాటే పెద్దపెద్ద అంగలు వేస్తూ నడిచాడు తమ్ముడు

ఒక గోక్లాసులో తమ్ముణ్ణి కూర్చోపెట్టి, మాస్టరుగారికి వప్పజెప్పాను కొద్దిమంది పిల్లలు మట్టుకు అక్షరాలు దిద్దుతున్నారు ఒకపిల్ల బలపం ముక్క నోట్లో పెట్టుకుని ఒక కన్ను తెరుస్తూ మూస్తూ మాస్టరువంక చూస్తూ కూర్చున్నది ప్రక్కనే యింకో చిన్న అబ్బాయి క్రొత్తగా వచ్చాడు కాబోలు పంతులును దెయ్యమో భూతమో అన్నట్లుగా బిత్తరిచూపులు చూస్తున్నాడు తమ్ముణ్ణి మాస్టరుగారు మొదటి వరుసలో కూర్చోపెట్టటం చూసి ఏమీ భయపడవద్దనీ గంట అవగానే నేను వస్తాననీ చెప్పి క్లాసుకేసి నడిచాను

మధ్యాహ్నం అమ్మ టిఫినులో పంపిన అన్నము యిద్దరం తిన్నాము తమ్ముడు యేమీ మాట్లాడలేదు సాయంత్రం బడిగంట కొట్టగానే ఒకటవ తరగతి దగ్గరకు వెళ్లాను అప్పటికే పలకా పుస్తకమూ పట్టుకుని నుంచుని వున్నాడు తమ్ముడు

ఎప్పుడూ చిలిపిగా వాగే తమ్ముడు తగని మౌనంగా వున్నాడు ప్రపంచంలో పడవలసిన కష్టాలన్నీపడి విసిగి, వేసారి, చివరకు పరమార్థం కనుక్కున్న వేదాంతి వలె తలకాయవంచుకుని పెద్ద పెద్ద అంగలు వేస్తూ నడుస్తున్నాడు

"ఎట్లావుంది రా స్కూలు?" ఏమి చెబుతాడో చూదామని అడిగాను, "బాగానే వుంది" అంత చిన్న వయస్సులో అంత యోగడింపుగా మాట్లాడటం వాడికి యెట్లా చేతనయిందో నాకు యిప్పటికీ ఆశ్చర్యం వేస్తుంది "ఏమిరా అట్లా అంటావు? పంతులుగారు అక్షరాలు దిద్దపెట్టలేదా?" అన్నాను విడువకుండా

"దిద్దబెట్టరేమి? ఆయనకు యింకేమి పని వుంది? చిన్న పిల్లలను యేడిపించటం తప్ప?" తనను స్కూలుకు పంపించటానికి కారణం నేనే అయినట్లు నావంక కోపంగా చూస్తున్నాడు వీడితో ఆటే మాట్లాడితే బాగుండదని మెదలకుండా నడిచాను అమ్మ నాకు చెప్పినపని-వాడిని వెంటపెట్టుకుని వెళ్లి క్లాసులో కూర్చోపెట్టటం, మళ్లా యింటికి జాగ్రత్తగా తీసుకురావటం నా పని యేదో అయిపోయింది మధ్యన వాడితో వాదన నాకెందుకూ?

తమ్ముడు పలక పట్టుకుని యింటికి రావటం చూసి అమ్మ మురిసిపడింది కాని వాడి హృదయంలో యెన్ని అగ్ని పర్వతాలు పేల్చిన బద్దలవుతున్నాయో యెంత కోపాగ్ని ప్రజ్వరిల్లుతున్నదో - అమ్మకు కూడా బాగా తెలిసి వుండదు పున్నమి చంద్రుడివంటి తమ్ముడి ముఖం చిన్నబోయింది తమ్ముడి ముఖాన మందహాసమే అంకురించలేదు ఆరోజున

అయిదేళ్లు నిండని ప్రక్కయింటి కిట్టు వచ్చారు తమ్ముడితో ఆడుకోవటానికి పైన్ను పారంలో ఊపిరితిత్తుల బొమ్మని వేస్తూ కూర్చుని ఈ చిన్న స్నేహితుల సంభాషణను యాదాలాపంగా వింటున్నాను

"ఇవాళ ఆడుకుందామని వస్తే నీవు లేవు ఎక్కడకు వెళ్లావురా, బాబ్జీ?" కిట్టు అడుగుతున్నాడు తమ్ముణ్ణి

"ఇవాళ నన్ను బడికి పంపించారురా కిట్టూ ఇకనుంచీ నేను చదువుకోవాలిట" తనపుట్టి యేమిటో మునిగిపోయినట్లు చెపుతున్నాడు తమ్ముడు

"అయితే రోజూ వెళతావా?"

"ఆ"

ఇద్దరూ కాస్సేపు మౌనంగా కూర్చున్నారు ఇద్దరూ దిగులుగానే వున్నారు కిట్టులాగా హాయిగా ఆడుకోకుండా ఈ బడి తగలాటము నాకెందుకు వచ్చిందని ఆలోచిస్తున్నాడు తమ్ముడు

బాబ్జీ చక్కగా బడికి వెళ్తుంటే ఆడుకోవటానికి తోడు యెవరూ లేకుండా అస్తమానమూ యింట్లో ఒక్కడూ వుండాలెనని అనుకుంటున్నట్లున్నాడు కిట్టు

స్నేహితులిద్దరూ కోలవైన మాడ్పు ముఖాలతో ఆడుకోవటానికి వెళ్లారు అపుకుంటున్న నవ్వంతా ఒక్కసారి మనసారా నవ్వి పూర్తి అయిన డ్రాయింగుకు షేడ్ చేయటం మొదలెట్టాను

భోజనాలకు కూర్చున్నాము అందరమూ

(19 వ పేజీ తరువాయి)

పొమ్మంటారూ? నేనే బలికిఉంటేనా, వాళ్ల దుంపతెగనేసేవాణ్ణి! నేను చచ్చిపోతున్నానే, తల్లీ!

"నాన్న ని న్నొక పక్షినిచేసి పోతున్నాడు ఎలా బతుకుతావే అమ్మా? నీ ఆకలి కనుక్కుని పట్టెడు మెతుకులు నీకెవరు పెడతారే, అమ్మా!"

తిరిగి ఆయాసం వస్తున్నట్టున్నది గుండెల్లో వేగం హెచ్చుతోంది

"మాత్ర వెయ్యనా, నాన్నా?" అనడిగింది రాధ

"ఇంకా మాత్ర యెందుకు?" నిరాశగా పెదవివిరిచాడు నాన్న కింది పెదవి అడుగున పచ్చగా వున్నట్టున్నది తిరిగి పరీక్షగా చూసింది రాధ తనది పొరపాటు కాదు నిజమే - కళ్లు చూసింది, పచ్చగా వున్నై గాఢరాగా వొళ్లంత చూసింది పచ్చగా కనబడింది

నాన్న మొహం అంతకంతకూ నిస్తేజమవుతున్నట్టున్నది "మాత్ర తేనా నాన్నా" అని తిరిగి అడిగింది రాధ

నాన్న దానికి సమాధానం చెప్పలేదు గజగజ వణికి వేలాడిపోతున్న చేతులతో రాధను దగ్గరకి తీసుకున్నాడు "నన్ను కౌగలించుకో, అమ్మా గట్టిగా కౌగిలించుకో నాన్న నిన్ను వదిలి ఎట్ల, దిక్కు లేకుండా వదిలిపోతున్నాడు కౌగిలించుకో, తల్లీ! నా తల్లీ గట్టిగా కౌగిలించుకో! అమ్మా!—

రాధ మొహంలోకే చూస్తున్నయ్ నాన్న కళ్లు మజిలీ చేరుకుంటున్న సెలు ఇంజను గుండెల సంచలనం క్రమంగా ఆగి ఆగి ఏకో అయిపోయింది

నాన్నను కౌగిలించుకున్న రాధను కళ్లు చీకట్లు కమ్మినై నాన్నా "హృదంతరాళం చీల్చుకు వెలికి వచ్చిందా జీవితనాదం శూన్యంలో గొరబడి ఎయింగిపోయింది—

జంగురుబిల్లి పెంపుడుకూన మెడకొరికపారిపోయింది ★